**SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు - అత్యంత ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు (ఎంఐటిసి)**

**23 సెప్టెంబర్ 2024 నుండి అమలు లోనికి**

SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు షరతులు మరియు నిబంధనలు (తెలుగులో)

ఈ అత్యంత ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు తన సహ-బ్రాండింగ్ భాగస్వామి అయిన వన్ కన్స్యూమర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (వన్ సహ-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్) తో సహ- బ్రాండెడ్ భాగస్వామ్యానికి అనుగుణంగా సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (బ్యాంక్) చే జారీ చేయబడిన SIB వన్ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డుకు వర్తిస్తాయి.

OneCard యాప్ నుండి మీ కార్డును యాక్టివేట్ చేయడం లేదా 'సమర్పించు' లేదా 'నేను అంగీకరిస్తున్నాను' లేదా ఏదైనా అటువంటిదే ట్యాబ్/చిహ్నాన్ని క్లిక్ చేయడం ద్వారా కార్డుదారు/ కార్డ్ మెంబర్/యూజర్ ("మీరు" లేదా "నీవు") ఈ దిగువ షరతులు మరియు నిబంధనలను ఆమోదించినట్లు అర్థం.

ఈ అత్యంత ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు సవివరమైన షరతులు మరియు నిబంధనలుకు అదనం మరియు వాటితో పాటు చదువుకోవాల్సి ఉంటుంది, మరియు ఎప్పటికప్పుడు మార్పులకు లోబడి ఉంటాయి. అత్యంత ఇటీవలి వెర్షన్ బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ పైన అదే విధంగా OneCard యాప్ పైన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది.

సౌకర్యపు ప్రపంచానికి సుస్వాగతం!

OneCard మొబైల్ యాప్

మీరు SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును పూర్తిగా శక్తివంతమైన OneCard మొబైల్ యాప్ నుండి నియంత్రించవచ్చు, కొన్ని చర్యలు ఇలా ఉంటాయి:

మీ యాప్ పిన్ సెట్ చేయండి

మీ SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును యాక్టివేట్ చేసుకోండి

క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులు చేయండి

మీ వర్చువల్ క్రెడిట్ కార్డును మేనేజ్ చేయండి

మీ క్రెడిట్ కార్డు మరియు విత్‌డ్రాయల్ పరిమితులను నియంత్రించండి

ఆన్‌లైన్, దేశీయ మరియు అంతర్జాతీయ వాడకాన్ని సక్రియం చేసుకోండి

మీ SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు పిన్ సెట్ చేసుకోండి (పాయింట్ ఆఫ్ సేల్ మరియు ATMల వద్ద వాడకానికి)

మీ SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు యొక్క ఏదైనా అంశంపై వివాదాలు లేదా సేవాసంబంధిత ప్రశ్నలను లేవనెత్తండి

మీ పరిమితి దాటిన లావాదేవీలను అదుపు చేసుకోండి

మీరు మీ ప్రాధాన్యతా అధీకరణ మెకానిజం (వేలిముద్ర/పిన్) తో మిమ్మల్ని మీరు అధీకరణ చేసుకున్న తర్వాత మాత్రమే మీరు పై లావాదేవీలను సురక్షిత వాతావరణంలో చేయగలిగేలా మేము నిర్ధారించుకున్నాము. ఒక కార్డుదారుగా, OneCard యాప్ లోపున మీ చర్యలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుంది కాబట్టి మీరు ఈ లావాదేవీల ఫీచర్లు మరియు ప్రభావం గురించి తెలుసుకొని ఉండాలి.

వర్చువల్ క్రెడిట్ కార్డు

భౌతిక SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డుతో పాటు అదనంగా, మీరు ఆన్-బోర్డింగ్ ప్రక్రియలో భాగంగా, OneCard యాప్ పైన అందుబాటులో ఉండే SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు యొక్క వర్చువల్ రెండిషన్‌ను అందుకుంటారు.

ఈ వర్చువల్ కార్డు కూడా వీసా పవర్డ్ క్రెడిట్ కార్డు కాబట్టి మీరు దీనిని ఏదైనా ఆన్‌లైన్ లేదా మొబైల్ అప్లికేషన్-ఆధారిత లావాదేవీలు లేదా కొనుగోళ్ల కోసం ఉపయోగించుకోవచ్చు. భద్రతా పారామితులు పరిశ్రమ ప్రమాణాల ప్రకారం ఏర్పరచబడ్డాయి.

A) రుసుములు మరియు ఛార్జీలు

మేము మీ జీవితాన్ని సరళంగా ఉంచడంలో నమ్మకం ఉంచుతాము మరియు మా ఛార్జీలు ఆ దిశగా మా కృషిని ప్రతిబింబిస్తాయి.

మీకు ఆమోదించబడిన క్రెడిట్ పరిమితి లోపున మీరు SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఉపయోగిస్తున్నంత వరకూ మరియు గడువు తేదీ లోపున పూర్తి బకాయిని చెల్లిస్తున్నంత వరకూ, మేము మీకు ఎటువంటి ఛార్జీని విధించబోము. అయినప్పటికీ, చెల్లింపులు లేదా పాక్షిక చెల్లింపులలో జాప్యం జరిగినప్పుడు లేదా పరిమితికి మించి మీ కార్డును ఉపయోగించిన సందర్భాలలో కొన్ని ఛార్జీలు విధించబడతాయి.

ఇక్కడ ఈ ఛార్జీల జాబితా ఉంది:

## Schedule of Charges

| Sr.A | రుసుములు మరియు ఛార్జీలు | రుసుము |
|---|---|---|
| 01 | జారీ చేయు రుసుము (ప్రాథమిక) | లేవు |
| 02 | ప్రాథమిక లేదా ఆడ్-ఆన్ కార్డుదారు కొరకు<br>వార్షిక సభ్యత్వ రుసుము | లేవు |
| 03 | జారీ చేయు రుసుము (ప్రాథమిక)<br>జారీ చేయు రుసుము (ఆడ్-ఆన్ కార్డుదారు)<br>ప్లాస్టిక్ కార్డు<br>మెటల్ కార్డు | లేవు<br>-<br>లేవు<br>Rs.3000/- |
| 04 | కార్డు రద్దు రుసుము<br>*వర్చువల్ కార్డు యాక్టివేట్ చేయబడిన 6<br>నెలల లోపున గనక రద్దు చేయబడితే | **ప్రాథమిక కార్డుదారు**<br>• మెటల్ కార్డు Rs.3000/-<br>• ప్లాస్టిక్ కార్డు Rs.500/-<br><br>**ఆడ్-ఆన్ కార్డుదారు •**<br>• మెటల్ కార్డు లేవు<br>• ప్లాస్టిక్ కార్డు Rs.500/- |
| 05 | Cash Advance Fee/ATM withdrawal fee | 2.5% of amount withdrawn |
| 06 | **లావాదేవీ ఆధారిత సర్వీస్ ఛార్జీలు**<br>• రివార్డుల రిడెంప్షన్ రుసుము<br>• ఫోరెక్స్ మార్కప్ రుసుము<br><br>• పరిమితిని మించినందుకు రుసుము<br><br><br><br><br>**అద్దె లావాదేవీ రుసుము**<br>• తృతీయ-పక్ష మర్చంట్‌లు<br>• OneCard యాప్-లోపల అద్దె చెల్లింపు<br><br>అద్దె సౌకర్యపు రుసుము<br>ఫ్యూయల్ సర్‌ఛార్జ్ వైవర్<br><br><br>Rs.10,000 లేదా అంతకంటే ఎక్కువ<br>క్రోడీకృత<br>వ్యయాలపై వాలెట్ అప్‌లోడ్/బదిలీల<br>రుసుము | <br>లేవు<br>లావాదేవీ మొత్తములో 1%<br><br>పరిమితిని మించిన మొత్తము యొక్క 2.5%<br>(కనీసం * Rs.400/-) వరకూ వర్తిస్తుంది<br>పరిమితిని మించిన మొత్తము యొక్క 2.5%<br>(కనీసం * Rs.500/-) 22.07.2024 నుండి అమలులోనికి<br>వచ్చేలా వర్తిస్తుంది<br><br>లావాదేవీ మొత్తములో 1%<br>లావాదేవీ మొత్తములో 0%<br><br>లావాదేవీ మొత్తములో 2%<br>లావాదేవీ మొత్తము యొక్క 1% మరియు నెలకు<br>400 వరకూ హద్దు<br><br>లావాదేవీ మొత్తములో 1% |
| 07 | **కార్డు మార్పిడి రుసుము** | 1వ ప్లాస్టిక్ కార్డ్ - లేవు<br>2వ ప్లాస్టిక్ కార్డ్ - Rs.145/-<br>3వ ప్లాస్టిక్ కార్డ్ ఆ పైన - Rs.500/-<br>మెటల్ కార్డు- Rs.3000/- |
| 08 | వడ్డీ రహిత కాలవ్యవధి**** | 48 రోజుల వరకూ |
| 09 | వడ్డీ రేటు | నెలకు 3.49% వంతున<br>21.07.2024 వరకూ<br><br>వర్తిస్తుంది<br>సంవత్సరానికి 41.88% వంతున<br>21.07.2024 వరకూ<br>వర్తిస్తుంది<br><br>నెలకు 3.75% వంతున వర్తిస్తుంది<br>నుండి అమలులోనికి<br>సంవత్సరానికి 45% వంతున<br>వర్తిస్తుంది 21.07.2024 వరకూ<br>వర్తిస్తుంది |
| 10 | ఆలస్యపు చెల్లింపు ఛార్జీలు | *21.07.2024* వరకూ వర్తిస్తుంది<br><br>**నిల్వ బాకీ మొత్తము** **రుసుము**<br>Rs.0-99/- Rs.0/-<br>Rs.100-1000/- Rs.100/-<br>Rs.1001-5000/- Rs.250/-<br>Rs.5001-10000/- Rs.750/-<br>Rs.10001-50000/- Rs.1000/-<br>Rs.50001/- మరియు ఆ పైన Rs.1200<br><br>*22.07.2024* నాటికి వర్తిస్తుంది<br><br>**నిల్వ బాకీ మొత్తము** **రుసుము**<br>Rs.0-250/- Rs.0/-<br>Rs.251-1000/- Rs.250/-<br>Rs.1001-5000/- Rs.500/-<br>Rs.5001-25000/- Rs.1000/-<br>Rs.25001/- మరియు ఆ పైన Rs.1250/- |
| **సీనియర్.B** | **డ్రా చేసే పరిమితులు** | - |
| 01 | క్రెడిట్ పరిమితి | *OneCard* యాప్ పైన కనిపించే విధంగా |
| 02 | లభ్యతలో ఉన్న క్రెడిట్ పరిమితి | *OneCard* యాప్ పైన కనిపించే విధంగా |
| 03 | నగదు ఉపసంహరణ పరిమితి | *OneCard* యాప్ పైన కనిపించే విధంగా |

అన్ని రుసుములు, వడ్డీ మరియు ఇతర ఛార్జీలపై వస్తువులు మరియు సేవల పన్ను (GST) వర్తిస్తుంది మరియు భారత ప్రభుత్వముచే ప్రకటించబడినప్పుడల్లా మార్పుకు లోబడి ఉంటుంది.

** వడ్డీ రహిత కాలవ్యవధి

మీరు మునుపటి నెల యొక్క నిల్వ బకాయీ మొత్తాన్ని పూర్తిగా చెల్లించకుంటే వడ్డీ రహిత వ్యవధి యొక్క ఈ సదుపాయం మీకు అందుబాటులో ఉండదని దయచేసి గుర్తుంచుకోండి.

*** వడ్డీ రేటు

ప్రతి రోజు ఆఖరున, రోజువారీ వడ్డీ ఛార్జీలను లెక్క కట్టడానికి ప్రస్తుత బ్యాలెన్స్/బాకీ ఉన్న మొత్తం రోజువారీ రేటుతో గుణించబడుతుంది, అది అప్పుడు మీ నిల్వ బకాయీకి జోడించబడుతుంది. ఒక సులువైన సూత్రము ఈ క్రింది విధంగా ఉండవచ్చు: ((రోజుల సంఖ్య X మొత్తం నిల్వ బకాయీ మొత్తము X (నెలకు22 వడ్డీ రేటు x 12 నెలలు))/365 రోజులు. ప్రస్తుతానికి, చెల్లించని బకాయిలపై వడ్డీ రేటు సంవత్సరానికి 41.88% లేదా నెలకు 3.49% గా ఉంది, అది అన్ని SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు సభ్యులకు వారి చెల్లించని బకాయిల పై వర్తిస్తుంది. 22/07/2024 నుండి అమలు లోనికి వచ్చేలా, చెల్లించని బకాయిలపై వడ్డీ రేటు సంవత్సరానికి 45% లేదా నెలకు 3.75% గా ఉంది, అది అన్ని SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు సభ్యులకు వారి చెల్లించని బకాయిల పై ఉంటుంది.

నమూనా ప్రదర్శనాత్మక లెక్క 1 (బకాయీలు పూర్తిగా చెల్లించబడలేదు)

కొనుగోలు: 15 జనవరి 2021 తేదీన Rs.10,000/-

స్టేట్‌మెంట్ తేదీ: 01 ఫిబ్రవరి 2021

బాకీ ఉన్న మొత్తం సొమ్ము: Rs.10,000/-

చెల్లింపు గడువు తేదీ: 18 ఫిబ్రవరి 2021

చెల్లింపు చేయబడింది: 10 ఫిబ్రవరి 2021 నాడు Rs.500/-

ఫిబ్రవరిలో మరే ఇతర లావాదేవీలు లేవు.

పైన తెలియజేయబడిన సూత్రం ప్రకారం, వడ్డీ ఈ క్రింది విధంగా వసూలు చేయబడుతుంది:

| బ్యాలన్స్ | వ్యవధి | రోజుల సంఖ్య | క్యాలికులేషన్ | వడ్డీ (Rs.) |
|---|---|---|---|---|
| Rs. 10,000 | 15-31 జనవరి | 17 | (17×10000 × (3.75 / 100 × 12)) / 365 | Rs.209.59/- |
| Rs. 10,000 | 01-09 ఫిబ్రవరి | 9 | (9×10000 × (3.75 / 100 × 12)) / 365 | Rs.110.96/- |
| Rs. 10,000 | 10-28 ఫిబ్రవరి | 19 | (19×9500 × (3.75 / 100 × 12)) / 365 | Rs.222.53/- |
| **ఛార్జ్ చేయబడే వడ్డీ** | **Rs. 543.08/-** | | | |

ప్రస్తుతం ఉన్న రేటు (ప్రస్తుతం 18%) తో వస్తువులు మరియు సేవల పన్ను (GST) ఛార్జ్ చేయబడిన ఈ వడ్డీపై విధించబడుతుంది, అది Rs.97.75/-లు.

ఇది నిల్వ బాకీ ఉన్న మొత్తానికి జోడించబడుతుంది కాబట్టి 01 మార్చి 2021 తేదీన మీ స్టేట్‌మెంట్‌లో బకాయి మొత్తం Rs.10,140.84/- ఉంటుంది (Rs9,500/- + Rs.543.08/- + Rs.97.75/-)

నమూనా ప్రదర్శనాత్మక లెక్క 2 (బకాయీలు తీర్చివేయబడ్డాయి, తాజా కొనుగోలు)

స్టేట్‌మెంట్ తేదీ: 01 మార్చి 2021

బాకీ ఉన్న మొత్తం సొమ్ము:

| బ్యాలన్స్ | వ్యవధి | రోజుల సంఖ్య | క్యాలికులేషన్ | వడ్డీ (Rs.) |
|---|---|---|---|---|
| Rs. 9,927.23 | 01-09 మార్చి | 9 | (9×9927.23 × (3.75 / 100 × 12)) / 365 | Rs.110.15/- |
| Rs. 9,427.23 | 10-19 మార్చి | 10 | (10×9427.23 × (3.75 / 100 × 12)) / 365 | Rs.116.23/- |
| Rs. 14,427.53 | 20-31 మార్చి | 12 | (12×14427.53 × (3.75 / 100 × 12)) / 365 | Rs.213.45/- |
| **ఛార్జ్ చేయబడే వడ్డీ** | **Rs. 439.83/-** | | | |

ప్రస్తుతం ఉన్న రేటు (ప్రస్తుతం 18%) తో వస్తువులు మరియు సేవల పన్ను (GST) ఛార్జ్ చేయబడిన ఈ వడ్డీపై విధించబడుతుంది, అది Rs.79.17/- లు.

ఇది నిల్వ బాకీ ఉన్న మొత్తానికి జోడించబడుతుంది కాబట్టి 01 ఏప్రిల్ 2020 తేదీన మీ స్టేట్‌మెంట్‌లో బకాయి మొత్తం Rs.14,910.24/- ఉంటుంది (Rs.14,427.23/- + Rs. 439.83/- + Rs.79.17/-).

గమనిక: ఈ ప్రదర్శనాత్మక లెక్కలు సూచించడానికి మరియు వడ్డీని ఎలా లెక్కించాలి మరియు ఎలా వసూలు చేయాలి అని తెలియజేయడానికి ఉద్దేశించబడ్డాయి. నిర్దిష్ట ఉదంతాలపై ఆధారపడి వాస్తవ మొత్తాలు వ్యత్యాసంగా ఉండవచ్చు.

బకాయి ఉన్న కనీసమొత్తం నికర డెబిట్ల వేరియబుల్ శాతంగా ఉంటుంది + పరిమితి దాటిన పూర్తి మొత్తం + EMI వడ్డీ, రుసుములు మరియు పన్నులు కలుపుకొని నెలకు బిల్లు చేయబడిన EMI + మునుపటి స్టేట్‌మెంట్ లో చెల్లించబడని కనీస మొత్తం బకాయిలు, ఏవైనా ఉంటే.

కనీస మొత్తము బకాయి వేరియబుల్ శాతం (5% - 100%) మధ్య శ్రేణిలో ఉండవచ్చు మరియు కార్డుదారు రీపేమెంట్ స్థితి మీద ఆధారపడి ఉంటుంది.

****ఆలస్యపు చెల్లింపు రుసుము

చెల్లింపు గడువు తేదీ నాటికి ఎటువంటి చెల్లింపు లేనిచో, లేదా బాకీ ఉన్న కనీస మొత్తము కంటే తక్కువ మొత్తమును అందుకున్నచో మీకు ఆలస్యపు చెల్లింపు రుసుము విధించబడుతుంది. దిగువ కనబరచిన గ్రిడ్ ప్రకారం కార్డు సభ్యుని యొక్క నిల్వ బకాయి మొత్తం ఆధారంగా ఆలస్యపు చెల్లింపు రుసుము విధించబడుతుంది.

21/07/2024 వరకూ వర్తిస్తుంది

| ఆలస్యపు చెల్లింపు రుసుములు | |
|---|---|
| **నిల్వ బాకీ మొత్తము** | **రుసుము** |
| Rs. 0-99/- | Rs. 0/- |
| Rs. 100-1001/- | Rs. 100/- |
| Rs. 1001-5000/- | Rs. 250/- |
| Rs.5001-10,000/- | Rs. 750/- |
| Rs. 10,001-50,000/- | Rs. 1000/- |
| Rs. 50,000/- మరియు పై | Rs. 1200/- |

22/07/2024 నుండి అమలులోనికి వర్తిస్తుంది

| ఆలస్యపు చెల్లింపు రుసుములు | |
|---|---|
| **నిల్వ బాకీ మొత్తము** | **రుసుము** |
| Rs. 0-250/- | Rs. 0/- |
| Rs. 251-1000/- | Rs. 250/- |
| Rs. 1001-5000/- | Rs.500/- |
| Rs.5001-25,000/- | Rs. 1000/- |
| Rs. 25,000/- మరియు పై | Rs. 1250/- |

ఆలస్యపు చెల్లింపు రుసుములు

నిల్వ బాకీ మొత్తము

ఉదాహరణ:

మొత్తం బకాయీ ఉన్న మొత్తము (TAD) Rs. 5,000/- లు మరియు చెల్లింపు గడువు తేదీ 4 మే 2020 అని అనుకోండి. ఒకవేళ కార్డుదారు గనక చెల్లింపు గడువు తేదీ నాటికి బకాయీ ఉన్న కనీస మొత్తాన్ని చెల్లించని పక్షములో, తర్వాతి బిల్లు తేదీన Rs.500/- ఆలస్యపు చెల్లింపు రుసుము విధించబడుతుంది. అమలులో ఉన్న నాటికి రుసుము ప్రకారం బకాయి మొత్తం Rs.1001-5000/- పరిధిలో ఉంటే ఆలస్యపు చెల్లింపు రుసుము Rs.500/-.

పరిమితిని మించినందుకు రుసుము:

ప్రస్తుతానికి, కార్డు సభ్యుడు లావాదేవీలు చేస్తున్నప్పుడు లేదా మర్చంట్ నుండి వాస్తవ సెటిల్‌మెంట్ మొత్తాన్ని అందుకున్న సమయానికి కేటాయించిన క్రెడిట్ పరిమితిని ఉల్లంఘించిన ప్రతిసారీ పరిమితి మించిన మొత్తంలో 2.5% లేదా Rs.400/- (ఏది ఎక్కువైతే అది) పరిమితిని మించినందుకు రుసుము వసూలు చేయబడుతుంది. కార్డు సభ్యుడు యాప్ నుండి ఓవర్ లిమిట్ కార్డ్ కంట్రోల్‌ని సక్రియం చేసి ఉంటే మాత్రమే పరిమితికి మించిన లావాదేవీ అనుమతించబడుతుంది.

22 /07/ 2024 నుండి అమలు లోనికి వచ్చేలా, కార్డు సభ్యుడు లావాదేవీలు చేస్తున్నప్పుడు లేదా మర్చంట్ నుండి వాస్తవ సెటిల్‌మెంట్ మొత్తాన్ని అందుకున్న సమయానికి కేటాయించిన క్రెడిట్ పరిమితిని ఉల్లంఘించిన ప్రతిసారీ పరిమితి మించిన మొత్తంలో 2.5% లేదా Rs.500/- (ఏది ఎక్కువైతే అది) పరిమితిని మించినందుకు రుసుము వసూలు చేయబడుతుంది.

ఫారెక్స్ మార్క్-అప్ రుసుము:

మీరు విదేశీ కరెన్సీలో లావాదేవీ చేయడానికి మీ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఉపయోగించినప్పుడు, ఆ లావాదేవీ మొత్తము సెటిల్‌మెంట్ తేదీన భారత కరెన్సీకి (INR) మార్పిడి చేయబడుతుంది. ఇది మీ లావాదేవీ తేదీకి భిన్నమైనదిగా ఉండవచ్చు. ఒకవేళ లావాదేవీ గనక USD (US డాలర్లు)లో కానట్లయితే, ఆ మొత్తము మొదట USDకి మార్పిడి చేయబడుతుంది, ఆ మీదట VISA అందించిన రేటు ప్రకారం USD మొత్తము భారతీయ రూపాయల లోనికి మార్పిడి చేయబడుతుంది. ఈ మొత్తం పైన, ఫారెక్స్ మార్క్-అప్ రుసుము విధించబడుతుంది మరియు మార్క్-అప్ రుసుముపై GST వర్తిస్తుంది. ఒకవేళ ఈ లావాదేవీని 30 రోజుల లోపున వెనక్కి చేసినట్లయితే, మార్క్-అప్ రుసుము మరియు GST కార్డుదారుకు తిరిగి ఇవ్వబడుతుంది. భారతదేశం బయట ఉన్న మర్చంట్ లేదా చెల్లింపు

గేట్‌వే వద్ద భారతీయ రూపాయి (INR) లావాదేవీ జరిగిన పక్షములో ఫారెక్స్ మార్క్-అప్ రుసుము కూడా విధించబడుతుంది.

EMI మార్పిడి:

మీరు లావాదేవీలలో దేనినైనా సమానమైన నెలవారీ వాయిదా (EMI)గా మార్పిడి చేయాలనుకున్న సందర్భములో, వర్తించే ఛార్జీలు మరియు ఈ EMIల వివరాలు EMI షరతులు మరియు నిబంధనలు చే శాసించబడతాయి.

ఫ్యూయల్ సర్‌ఛార్జ్ వైవర్:

మీరు దేశీయంగా ఫ్యూయల్ కోసం చెల్లించడానికి SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఉపయోగించినప్పుడు, పొందే వారి (వ్యాపారుల బ్యాంక్ అందించే టెర్మినల్)చే ఫ్యూయల్ సర్‌ఛార్జ్ విధించబడుతుంది. సర్‌చార్జీ మాఫీ అనేది లావాదేవీ మొత్తంలో 1% కంటే తక్కువ లేదా విధించబడిన వాస్తవ సర్‌ఛార్జీ (GST మినహాయించి) అయి ఉంటుంది. SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డుపై చేయబడిన ఫ్యూయల్ లావాదేవీల కోసం గరిష్టంగా ఫ్యూయల్ సర్‌చార్జ్ మాఫీ ఒక ఖాతాకు ఒక క్యాలెండర్ నెలకు Rs.400/- వద్ద పరిమితం చేయబడి ఉంటుంది. అటువంటి రివర్సల్ అట్టి కొనుగోలుపై చెల్లించిన వర్తించే పన్నును చేరి ఉండదు. ఇంధన సంబంధిత లావాదేవీపై రివార్డ్ పాయింట్లు కూడగట్టుకోబడవు.

B) డ్రా చేసే పరిమితులు

మీ క్రెడిట్ పరిమితి మరియు నగదు ఉపసంహరణ పరిమితి రెండూ క్రియాత్మకంగా ఉంటాయి. మీరు ఈ ఆప్షన్ కి గనక అర్హత కలిగి ఉంటే, మీరు OneCard యాప్ నుండి మీ క్రెడిట్ పరిమితిలో ఒక పెంపుదలను కోరవచ్చు. ఒకసారి ఆమోదించబడిందంటే, సవరించబడిన ఈ మొత్తం మీ కొత్త క్రెడిట్ పరిమితి అవుతుంది.

OneCard యాప్ లోపల, మీ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు వినియోగం ఆధారంగా మీకు క్రెడిట్ పరిమితి పెంపుదలను సిఫార్సు చేసే హక్కును కూడా బ్యాంక్ కలిగి ఉంటుంది. సిఫార్సును ఆమోదించే ముందు పరిగణించడానికి గాను, ఈ సిఫార్సు మరియు దానితో ముడిపడి ఉన్న షరతులు మరియు నిబంధనలు మీకు అందుబాటులో ఉంచబడతాయి.

OneCard యాప్ లోపల ప్రదర్శించబడిన క్రెడిట్ పరిమితి పెంపుదలకు సంబంధించిన నిబంధనలను మీరు చదువుకొని మరియు అంగీకరించిన తర్వాత మరియు పరిమితిని పెంచడానికి మీ సమ్మతిని అందజేసిన తర్వాత, మీ కార్డుపై క్రెడిట్ పరిమితి దాని సిస్టమ్‌ల ద్వారా పెంపొందించబడుతుంది. OneCard యాప్ లోపల ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా స్వీకరించబడిన పరిమితి పెంపుదల సిఫార్సుకు మీ అంగీకారం, మీరు పరిమితి పెంపును ప్రత్యేకంగా మదింపు చేసిన తర్వాత MITC కి అంగీకారం మీ సమ్మతిగా పరిగణించబడుతుంది.

బ్యాంక్ మరియు/లేదా దాని అధీకృత సేవా ప్రదాతలు అట్టి సమ్మతి యొక్క డిజిటల్ రికార్డులను తమవద్ద ఉంచుకుంటారు మరియు పరిమితి పెంపుదల కారణంగా ఆ తర్వాత ఏదైనా వివాదం తలెత్తిన పక్షంలో దానిని సమ్మతికి ఋజువుగా పరిగణిస్తారు.

బ్యాంక్ మీ ఖాతాను కాలానుగుణంగా సమీక్షిస్తుంది మరియు మీ లావాదేవీ పోకడలు, తిరిగి చెల్లింపు ప్రవర్తన మరియు ఇతర అంతర్గత ప్రాతిపదికల ఆధారంగా మీ క్రెడిట్ పరిమితిని తగ్గించే హక్కును కలిగి ఉంటుంది. ఇది మీకు OneCard యాప్ ద్వారా మరియు/లేదా ఇమెయిల్ మరియు SMS ద్వారా తెలియజేయబడుతుంది.

"అందుబాటులో ఉన్న క్రెడిట్ పరిమితి" లేదా "అందుబాటులో ఉన్న నగదు పరిమితి" అనేది మీరు ATM నుండి వరుసగా కొనుగోళ్లు లేదా నగదు విత్‌డ్రా చేసుకునే పరిమితి అయి ఉంటుంది. నగదు పరిమితి అనేది ప్రస్తుతానికి కార్డుదారులకు అందుబాటులో లేనప్పటికీ అది మీకు కేటాయించిన సంపూర్ణ క్రెడిట్ పరిమితిలో ఒక భాగంగా ఉంటుంది. అది సక్రియమైన తర్వాత సమాచారం పంపించబడుతుంది.

C) బిల్లింగ్

i) బిల్లింగ్ స్టేట్‌మెంట్లు (కాలానుగత వ్యవధి మరియు పంపించు రూపము)

మీ బిల్లింగ్ స్టేట్‌మెంట్ ప్రతి నెలా OneCard యాప్ లో చూపబడిన బిల్లింగ్ తేదీ నాడు ఉత్పన్నం చేయబడుతుంది మరియు యాప్ యొక్క ప్రొఫైల్ విభాగం నుండి మీ సౌకర్యం మేరకు ఒకసారి సవరించబడుతుంది. మీరు స్టేట్‌మెంటును OneCard యాప్ లో చూడవచ్చు. అది అన్ని కొనుగోళ్లు, తిరిగి చెల్లింపులు, రుసుములు, వడ్డీ ఛార్జీలు, వాపసులు మరియు పన్నుల విభజనను కలిగి ఉంటుంది. ఒకవేళ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఒక నెలలో ఉపయోగించని పక్షంలో, ఆ నెలలో ఎటువంటి ఖర్చులు లేనట్లుగా స్టేట్‌మెంటులో కనబరచబడుతుంది. OneCard యాప్ యందు స్టేట్‌మెంటును PDF ఫార్మాట్‌లో వీక్షించే ఆప్షన్ కూడా ఉంది, దానిని ఆ తర్వాత డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ii) బాకీ ఉన్న కనీస మొత్తము

మీరు మీ స్టేట్‌మెంటును పొందినప్పుడు, మీ స్టేట్‌మెంట్ ప్రకారం బకాయి ఉన్న మొత్తం సొమ్ము (TAD) లేదా కనీస బకాయి సొమ్ము (MAD) మొత్తాన్ని చెల్లించడానికి మీరు ఎంచుకోవచ్చు. మిగిలిన నిల్వ మొత్తాన్ని తదుపరి నెలలకు ముందుకు తీసుకెళ్లవచ్చు. ఈ కనీస బకాయి మొత్తము ఇలా ఉంటుంది:

i) నిలిచి ఉన్న బకాయి మొత్తము యొక్క 5% లేదా Rs.100/- (ఏది ఎక్కువైతే అది) ప్లస్

ii) మునుపటివి చెల్లించబడని కనీస బకాయిలు, ఏవైనా ఉంటే; ప్లస్

iii) క్రెడిట్ పరిమితిని దాటిపోయే ఏదైనా మొత్తము; ప్లస్

iv) ఏవైనా బకాయి పడి ఉన్న కంతులు (EMI) (ఉంటే/ వరించినట్లుగా)

మీరు బకాయి ఉన్న మొత్తం సొమ్మును లేదా కనీస బకాయి మరియు మొత్తం బకాయికి మధ్యగా ఉన్న మొత్తాన్ని కూడా చెల్లించవచ్చు. ఆలస్యపు చెల్లింపు ఛార్జీలను నివారించడానికి గాను చెల్లింపు గడువు తేదీకి ముందుగానే చెల్లింపును చేయాలి.

మీరు ఒక చెల్లింపును చేసినప్పుడు, అది ఈ క్రమంలో సర్దుబాటు చేయబడుతుంది:

వడ్డీ మరియు పన్నులతో బిల్లు చేయబడిన నగదు అడ్వాన్స్ రుసుములు

రుసుములు, వడ్డీ మరియు పన్నులతో బిల్లు చేయబడిన కొనుగోళ్లు (వర్తించే విధంగా)

వడ్డీ మరియు పన్నులతో బిల్లుచేయబడని నగదు అడ్వాన్స్ రుసుములు

రుసుములు, వడ్డీ మరియు పన్నులతో బిల్లు చేయబడని కొనుగోళ్లు (వర్తించే విధంగా)

వీటి లోపుననే, చెల్లింపు తదుపరిగా ఈ క్రింది విధంగా సర్దుబాటు చేయబడుతుంది:

పన్నులు

రుసుములు

వడ్డీ

కొనుగోళ్ళు.

ఒకవేళ పూర్తి బకాయి మొత్తం Rs.100/- కంటే తక్కువ ఉంటే, బకాయి ఉన్న కనీస బకాయీ మొత్తము మొత్తం బకాయీ సొమ్ముకు సమానంగా, అంటే Rs.100/- ఉంటుంది.

| తెలివిగా ఉండండి. అప్పుల వలలో పడిపోవద్దు | |
|---|---|
| మొత్తం నిలిచియున్న బకాయీ మొత్తాన్ని లేదా ప్రతి నెలా బకాయి ఉన్న కనీస మొత్తం కంటే ఎక్కువ చెల్లించండి | ప్రతి నెలా బకాయీ ఉన్న కనీస మొత్తాన్ని మాత్రమే చెల్లించడం వల్ల |
| • బకాయీలను వేగంగా చెల్లించివేయండి<br>• తక్కువ వడ్డీని చెల్లించండి<br>• మీ వ్యయ పరిమితిని స్వేచ్ఛగా ఉంచుకోండి<br>• మీ క్రెడిట్ స్కోరును మెరుగుపరచుకోండి | బకాయీ ఉన్న మొత్తాన్ని క్లియర్ చేయడానికి దాదాపు 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ సమయం పట్టవచ్చు. |

iii) రీఫండ్‌లు/ఛార్జ్‌బ్యాక్‌లు/రీయింబర్స్‌మెంట్‌లు

ఏవైనా అదనపు ఛార్జీలు విధించబడకుండా ఉండేందుకు గాను, SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు స్టేట్ మెంటులో బిల్లు చేయబడిన లావాదేవీల కొరకు మీరు తప్పనిసరిగా చెల్లించాలి. SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు స్టేట్‌మెంటులో చూపబడని ఏవైనా రీఫండ్‌లు, ఛార్జ్‌బ్యాక్‌లు లేదా రీయింబర్స్‌మెంట్‌లను చెల్లింపు చేసేటప్పుడు మీరు మీ స్వంతంగా, బకాయీ ఉన్న మొత్తం సొమ్ము (TAD) నుండి సర్దుబాటు చేయకూడదు లేదా తగ్గించకూడదు. రీఫండ్‌లు/ఛార్జ్‌బ్యాక్‌లు/రీయింబర్స్‌మెంట్‌లు ఏవైనా ఉంటే, అట్టి రీఫండ్‌లు/ఛార్జ్‌బ్యాక్/రీయింబర్స్‌మెంట్ స్వీకరించబడినప్పుడు అవి మీ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు ఖాతాలో చూపించబడతాయి, మరియు అవి మీ తదుపరి SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు స్టేట్‌మెంటులో మీ బకాయిలపై సర్దుబాటు చేయబడతాయి. .

iv) చెల్లింపు యొక్క పద్ధతి

మీరు ఈ క్రింది రూపాల ద్వారా OneCard యాప్ నుండే నిలిచియున్న బకాయీలను చెల్లించవచ్చు:

a) డెబిట్ కార్డ్ b) నెట్‌బ్యాంకింగ్ c) యుపిఐ

మీరు OneCard యాప్ లో అందించబడిన విశిష్ట SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు బ్యాంక్ ఖాతా నంబరుకు IMPS లేదా NEFT ద్వారా కూడా చెల్లింపు చేయవచ్చు.

(v) బిల్లింగ్ వివాదాల పరిష్కారము

స్టేట్‌మెంట్ ఇవ్వబడిన తేదీ నుండి 30 రోజుల లోపున ఏవైనా వ్యత్యాసాల గురించి మీరు మాకు తెలియజేయనట్లయితే, స్టేట్‌మెంటు లోని విషయాలు అన్నీ సరిగ్గా ఉన్నట్లుగా పరిగణించబడతాయి మరియు ఆమోదించబడతాయి. బిల్లింగ్ వివాదాలు/అవకతవకలు ఉన్న సందర్భంలో, మేము అట్టి లావాదేవీల కొరకు బాధ్యతను పరిశోధించి మరియు నిర్ధారిస్తాము. కొన్ని రకాల నిర్దిష్ట వివాదాల కోసం, మేము విచారణ వ్యవధి సమయంలో తాత్కాలిక క్రెడిట్‌ను అందించవచ్చు, అది దర్యాప్తు యొక్క ఫలితానికి లోబడి వర్తించే ఛార్జీలతో పాటు రివర్స్ చేయబడవచ్చు. రుసుములు మరియు ఛార్జీలు లేదా వడ్డీ పైన ఏదైనా వివాదం పైన, విధించబడిన GST రివర్స్ చేయబడదు.

(vi) కార్డు జారీదారు యొక్క సంప్రదింపు వివరాలు

కార్డు జారీదారు సంప్రదింపు వివరాలు:

మీకు ఏదైనా సహాయం అవసరమైన పక్షంలో, మీరు ఇలా చేయవచ్చు:

వన్ co.-బ్రాండెడ్ యాప్ లోని ప్రొఫైల్ విభాగం నుండి "సహాయం కావాలా?" ని సెలెక్ట్ చేయండి

మీ ప్రశ్న లేదా సమస్యను ఇమెయిల్ చేయండి:

మా హెల్ప్‌లైన్ నంబరు1800-210-9111 పై మాకు కాల్ చేయండి

వ్రాయండి: FPL టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, వెస్ట్ బే, సర్వే నంబర్. 278, హిస్సా నం. 4/3 పాల్లాడ్ ఫార్మ్, ఫేజ్ II, బనేర్, తాలూకా హవేలీ, బనేర్ గ్రామం, పుణె సిటీ, పుణె – 411045, మహారాష్ట్ర - ఇండియా

(vii) విజ్ఞాపనల పరిష్కారాల ఎస్కలేషన్

సాధారణ మార్గాల నుండి వచ్చిన ప్రతిస్పందనతో మీరు సంతృప్తి చెందకపోతే, మీరు వీరికి ఇమెయిల్ చేయవచ్చు grievances@fplabs.tech.

ఈ స్థాయిని మించి మీరు ఏదైనా పంపించాలనుకుంటే, మీరు ఇక్కడ బ్యాంకును సంప్రదించవచ్చు https://www.southindianbank.com/content/grievance-registration/287 లేదా మీరు నోడల్ అధికారిని nodalofficer@fplabs.techపై సంప్రదించవచ్చు

ఎగువ స్థాయి మార్గాలను సంప్రదించిన తర్వాత కూడా సమస్య 30 రోజులకు మించి పరిష్కరించబడకపోతే లేదా ప్రతిస్పందన సంతృప్తికరంగా లేనట్లయితే, మీరు ఒక స్వతంత్రమైన సమీక్ష కోసం బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ గారికి వ్రాయవచ్చు. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ పథకం యొక్క వివరాలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) వెబ్‌సైట్ పై ఇక్కడ అందుబాటులో ఉన్నాయి https://www.rbi.org.in/

viii) క్రెడిట్ బ్యాలెన్సులు/అదనపు మొత్తం యొక్క రీఫండ్

రీఫండ్ చేయబడిన/ విఫలమైన / రివర్స్ చేయబడిన లావాదేవీల నుండి ఉత్పన్నమయ్యే ఏదైనా అదనపు క్రెడిట్, ఒక కట్-ఆఫ్ (క్రెడిట్ పరిమితిలో 1% లేదా Rs.5000/- ఏది తక్కువైతే అది) ని దాటి OneCard యాప్‌లో కార్డుదారుచే జోడించబడిన ఖాతాకు తిరిగి బదిలీ చేయబడుతుంది. తదుపరి విడతలలో కొనుగోళ్లపై అదనపు క్రెడిట్‌ని సర్దుబాటు చేయడానికి గాను, కార్డుదారు కస్టమర్ అనుభవ బృందమును సంప్రదించాలి. ఏవైనా అనుమానాస్పదంగా ఉన్న రీఫండ్/రివర్సల్ లావాదేవీలపై తగిన శ్రద్ధ చూపబడుతుంది మరియు మదింపు ప్రాసెసింగ్ జరపబడుతుంది.

ఒకవేళ ఈ క్రెడిట్ బ్యాలెన్స్/అదనపు మొత్తాన్ని మీకు రీఫండ్ చేయాలంటే, మీరు ఈ క్రింది పద్ధతిని తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది:

కార్డుదారు OneCard యాప్‌లోని ప్రొఫైల్ విభాగంలో బ్యాంక్ ఖాతా మరియు IFSC కోడ్‌ను ఎంటర్ చేయడం ద్వారా తప్పనిసరిగా బ్యాంక్ ఖాతాను జోడించాలి.

ఏదైనా అదనపు రీఫండ్ / రివర్సల్ మొత్తము జోడించబడిన బ్యాంక్ ఖాతాకు మాత్రమే పంపించబడుతుంది. ఒకవేళ కార్డుదారు గనక SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు కొనుగోళ్లపై అదనపు రీఫండ్/రివర్సల్ మొత్తాన్ని సర్దుబాటు చేయాలనుకుంటే, కార్డుదారు కస్టమర్ అనుభవ బృందమును సంప్రదించాల్సి ఉంటుంది.

ఒకవేళ క్రెడిట్ బ్యాలెన్స్/అదనపు మొత్తం గనక అదనపు రీపేమెంట్ కు బకాయీ ఉంటే, అది 7-10 పనిదినాల లోపున కార్డుదారు తిరిగి చెల్లించిన మూలపు ఖాతా లోనికి వెనక్కి పంపించబడుతుంది.

ఒకవేళ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు ఖాతా గనక రద్దు చేయబడితే, పైన క్లాజు ఎ) లో పేర్కొనబడిన పద్ధతి ప్రకారం క్రెడిట్ బ్యాలెన్స్/అదనపు మొత్తం కార్డుదారు సేవింగ్స్ బ్యాంక్ ఖాతాకు రీఫండ్ చేయబడుతుంది.

కార్డుదారు యొక్క SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు ఖాతాలో ఉన్న ఏదైనా క్రెడిట్ బ్యాలెన్స్/అదనపు మొత్తానికి ఎటువంటి వడ్డీ చెల్లించబడదు.

అధిక విలువ గల లావాదేవీలను పొందడం కోసం తమకు మంజూరు చేయబడిన క్రెడిట్ పరిమితిని కృత్రిమంగా పెంచడానికి గాను తమ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు ఖాతా లోనికి అదనపు చెల్లింపు చేయడానికి కార్డుదారులు అనుమతించబడరు. క్రెడిట్ పరిమితిని పెంపుదల చేసుకోవాల్సిన అవసరం ఉన్న పక్షములో, దాని కోసం ప్రత్యేకంగా ఒక అభ్యర్థనను ఉంచవచ్చు.

D) వైఫల్యము మరియు సందర్భపరిస్థితులు

(i) ఒక కార్డుదారును వైఫల్యదారుగా రిపోర్టు చేయుటకు నోటీసు వ్యవధితో సహా పద్ధతి

ఒకవేళ మీరు చెల్లింపు గడువు తేదీ తర్వాత 3 రోజులకు కనీస బకాయీ మొత్తాన్ని చెల్లించకపోయినట్లయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) ద్వారా అధీకృతపరచబడిన క్రెడిట్ సమాచార కంపెనీలకు (CICలు) బ్యాంకుచే కార్డు అపరాధంలో ఉన్నట్లుగా రిపోర్టు చేయబడుతుంది. చెల్లించాల్సి యున్న కనీస మొత్తాన్ని చెల్లించకపోవడం అనేది క్రెడిట్ కార్డు సేవలను నిలిపివేయడానికి కూడా దారితీయవచ్చు.

(ii) డిఫాల్ట్ రిపోర్టును ఉపసంహరించుకోవడానికి పద్ధతి మరియు బకాయీలు పరిష్కరించబడిన తర్వాత డిఫాల్ట్ రిపోర్టును ఉపసంహరించుకోదగినట్టి కాలవ్యవధి

ఒకసారి క్రెడిట్ సమాచార కంపెనీలకు (CICలు) రిపోర్టు చేయబడిందంటే, ఇక రిపోర్టును ఉపసంహరించుకోవడం అంటూ ఉండదు. అయినప్పటికీ, ఒకవేళ మీరు బకాయిలు చెల్లించినట్లయితే, తదుపరి నెలలో క్రెడిట్ సమాచార కంపెనీలతో (CICలు) పంచుకోవడానికి గాను ఈ సమాచారం బ్యాంకుకు తెలియజేయబడుతుంది.

(iii) డిఫాల్ట్ విషయములో వసూలు చేసుకునే పద్ధతి

డిఫాల్ట్ అయిన సందర్భంలో, ఏదైనా బకాయిల చెల్లింపు కోసం పోస్ట్, టెలిఫోన్, ఇమెయిల్, SMS మరియు వాట్సాప్ వంటి ఒకటి లేదా అంతకు మించిన మార్గాల ద్వారా మీకు రిమైండర్లు పంపించబడతాయి. మామూలు మార్గాల ద్వారా మీ నుండి ఎటువంటి ప్రతిస్పందన అందకుంటే, మీకు జ్ఞాపకం చేయడానికి, ఫాలో అప్ చేయడానికి మరియు బకాయిలను వసూలు చేయడానికి తృతీయ పక్షాలను నిమగ్నం చేయవచ్చు. అందుబాటులో ఉన్నట్లుగా, మీ జీవిత భాగస్వామి/తల్లిదండ్రులు /ఇతర ప్రత్యక్ష వయోజన కుటుంబ సభ్యుడు / సెక్రటరీ / అకౌంటెంట్ లేదా ఇతర సహోద్యోగికి మీ నివాసం / కార్యాలయం / ఫోన్ వద్ద సందేశం అందించబడవచ్చు. అలా నియమించబడిన ఏదైనా తృతీయ పక్షం,అప్పు వసూలుపై ప్రవర్తనా నియమావళికి సంపూర్ణంగా కట్టుబడి ఉండాలి.

(iv) కార్డుదారు గనక ప్రమాద కారణంగా మరణించిన పక్షములో బకాయిల వసూలు

ప్రాథమిక కార్డుదారు గనక ప్రమాదవశాత్తూ మరణించిన పక్షములో, పూర్తి బాకీపడి ఉన్న బ్యాలెన్స్ (బిల్లు చేయని లావాదేవీలతో సహా) వెంటనే బకాయీగా అవుతుంది మరియు బ్యాంకుకు చెల్లించదగినది

అవుతుంది. కార్డుదారు యొక్క చట్టబద్ధమైన వారసులతో బ్యాంక్ ఫాలోఅప్ చేస్తుంది, వారికి బకాయి ఉన్న మొత్తము గురించి తెలియజేస్తుంది మరియు ఈ బకాయిలను చెల్లించమని వారిని కోరుతుంది.

(v) కార్డుదారు గనక సహజంగా మరణించిన పక్షములో బకాయిల వసూలు

కార్డుదారు యొక్క సహజ మరణము/ శాశ్వత అసమర్థత ఉన్న పక్షములో బకాయిల వసూలు: పూర్తి బాకీపడి ఉన్న బ్యాలెన్స్ (బిల్లు చేయని లావాదేవీలతో సహా) వెంటనే బకాయిగా అవుతుంది మరియు బ్యాంకుకు చెల్లించదగినదిగా అవుతుంది. కార్డుదారు యొక్క స్థిరాస్థి నుండి మొత్తం బకాయిలను రికవరీ చేసుకోవడానికి బ్యాంక్ అర్హత కలిగి ఉంటుంది. చట్టబద్ధమైన వారసులు /సొమ్ములు / డిపాజిట్లు / ఏదైనా ఆర్థిక సంస్థలో కార్డుదారు పేరుతో నిర్వహించబడుతున్న ఖాతాల నుండి మొత్తం బకాయిలను రికవరీ చేసుకోవడానికి కూడా బ్యాంక్ అర్హత కలిగి ఉంటుంది మరియు కార్డ్ సభ్యుడు తన బకాయిల రికవరీ హక్కులను నేరుగా బ్యాంకుకు కేటాయిస్తారు.

(vi) తాత్కాలిక మరియు సెట్ ఆఫ్/ నెట్ ఆఫ్ హక్కు

మీ ఖాతాలలో దేనిలోనైనా ఉన్న ఏవైనా డబ్బులు, తాకట్టులు, బాండ్లు మరియు అన్ని ఇతర ఆస్తులు, సౌత్ ఇండియన్ బ్యాంక్, వారి ధర్మకర్తలు లేదా ఏజెంట్ల నియంత్రణలో ఉన్న/ ఆధీనంలో ఉన్న డాక్యుమెంట్‌లు, డీడీలు మరియు ఆస్తులు (ధరావత్తు ద్వారా లేదా ఏదైనా చేసుకున్న ఒప్పందం/మీరు ఏ సామర్థ్యంలోనైనా కుదుర్చుకున్న ఒప్పందం ) అన్ని బాకీల విస్తృతి మేరకు, ఏవైనా గానీ, SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు వాడకం వల్ల ఉత్పన్నమైనట్టి (ఫిక్సెడ్ డిపాజిట్లతో సహా) ఏ రకము మరియు స్వభావం యొక్క డిపాజిట్లపై బ్యాంక్ తాత్కాలిక హక్కు మరియు సెట్-ఆఫ్/ నెట్ ఆఫ హక్కును కలిగి ఉంటుంది.

E) కార్డు సభ్యత్వము ముగింపు/ఉపసంహరణ

i) కార్డుదారుచే కార్డు తిరిగి ఇవ్వబడటం కొరకు పద్ధతి - నోటీసుతో –

a) మీరు కస్టమర్ కేర్ బృందానికి కాల్ చేయడం ద్వారా లేదా వారికి ఇమెయిల్ చేయడం ద్వారా ఎప్పుడైనా మీ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు ఖాతాను మూసివేసుకోవచ్చు. మీ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు (వర్తిస్తే మరియు/లేదా పొంది ఉన్నట్లయితే) కు లింక్ చేయబడిన కార్డు బకాయిలు అన్నీ మరియు లోన్‌లు / EMI సౌకర్యాలు తక్షణమే బకాయిగా మారి చెల్లించదగినవి అవుతాయి.

b) కార్డు మూసివేత తర్వాత అందుకోబడిన ఏదైనా రీఫండ్/ రివర్సల్ మీకు తెలియజేయబడుతుంది మరియు స్వంతవారితో రూఢి చేసుకున్న మీదట కస్టమర్ కేర్‌తో పంచుకోబడిన ఖాతా నంబరుకు ఎలక్ట్రానిక్‌గా తిరిగి చెల్లించబడుతుంది.

c) ఒకసారి వర్చువల్ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు యాక్టివేట్ అయిందంటే, ఫిజికల్ కార్డ్ మీకు పంపించబడుతుంది. వర్చువల్ కార్డు యాక్టివేట్ చేయబడిన 6 నెలల లోపున మీరు కార్డు సభ్యత్వాన్ని రద్దు చేసుకోవాలని అనుకుంటే, Rs.3,000/- ఛార్జీ విధించబడుతుంది. ఇది మొత్తంమీద ఉన్న బకాయి మొత్తానికి జోడించబడుతుంది మరియు బకాయిలన్నీ చెల్లించబడి, బ్యాంక్ సిస్టమ్ యందు ఎంటర్ చేయబడిన తర్వాత కార్డు ఖాతా మూసివేయబడుతుంది.

d) SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు సభ్యత్వాన్ని రద్దు/ ఉపసంహరించుకున్న మీదట ఏ కారణం చేతనైనా, ఏది ఏమైనా, కార్డు సభ్యుడి యొక్క ఉదంతములో లేదా ఇతరత్రా, SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఉపయోగించడం వల్ల కలిగే అన్ని ఛార్జీలకు కార్డు సభ్యుడు బాధ్యులుగా ఉంటారు.

e) ఒకసారి మీ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు ఖాతా మూసివేయబడిందంటే, SIB One co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు యొక్క ప్రత్యేక సదుపాయాలు (అన్ని ప్రయోజనాలు మరియు సేవలకు మాత్రమే

పరిమితం కాకుండా, రివార్డ్ పాయింట్లు రీడీమ్ చేయబడకుండటం మొదలైనవి) రద్దు చేయబడతాయని మీరు ప్రత్యేకంగా తెలియజేస్తున్నారు. దాని పునరుద్ధరణ ఆటోమేటిక్ కానీ లేదా స్వయంగా హాజరైతే గానీ జరగదు మరియు పూర్తిగా బ్యాంక్ విచక్షణ మేరకు మాత్రమే జరుగుతుంది.

f) దురుపయోగాన్ని నివారించడం కోసం, హోలోగ్రామ్, మాగ్నెటిక్ స్ట్రిప్ మరియు చిప్ శాశ్వతంగా నాశనమయ్యే విధంగా SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును నాశనం చేయాల్సిందిగా సలహా ఇవ్వబడుతోంది.

g) సదరు SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు ఖాతాకు సంబంధించి బకాయి ఉన్న మొత్తాలు మరియు నిలిచిపోయిన బకాయి మొత్తం అన్నీ సిస్టమ్‌లో నమోదు చేయబడిన తర్వాత మాత్రమే మీ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు ఖాతా మూసివేయబడుతుంది.

h) మీరు 1800-210-9111పై ఫోన్ ద్వారా కస్టమర్ కేర్‌కు కాల్ చేయవచ్చు లేదా బకాయిలు క్లియర్ చేయబడిన దానికి లోబడి కార్డు మూసివేతను ప్రారంభించడం కోసం OneCard యాప్‌లో టిక్కెట్ పొందవచ్చు.

ii) కార్డు సభ్యత్వం యొక్క రద్దు కొరకు జరిగే పద్ధతి

మీ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డుకు మీ ప్రాప్యత, బిజినెస్ లేదా భద్రతా కారణాల దృష్ట్యా అవసరమని మేము భావిస్తే, ముందస్తు నోటీసు లేకుండానే అది ఎప్పుడైనా రద్దు చేయబడవచ్చు లేదా మూసివేయబడవచ్చు, అందుకు వీటికి మాత్రమే పరిమితం కాకుండా, ఈ కారణాలు ఉండవచ్చు:

ఆలస్యమైన లేదా నిరాకరించబడిన చెల్లింపులు, క్రెడిట్ కార్డును సక్రమంగా ఉపయోగించకపోవడం (RBI మరియు విదేశీ మారక ద్రవ్య నియమాలను ఉల్లంఘించి).

కార్డు కొరకు దరఖాస్తుతో పాటుగా ఇవ్వబడిన తప్పుదారి పట్టించే లేదా తప్పుడు సమాచారం / పత్రాలు.

నో యువర్ కస్టమర్ (KYC)/ యాంటీ మనీ లాండరింగ్ (AML)/ ఉగ్రవాదానికి ఆర్థిక సహాయాన్ని అందించడంపై పోరాడటం (CFT) మార్గదర్శకాల క్రింద ఆవశ్యకమైన సమాచారం లేదా పత్రాలను పొందుపరచడంలో వైఫల్యం.

ఏదైనా ప్రాధికారం, న్యాయస్థానం లేదా వృత్తిపరమైన సంస్థ లేదా అసోసియేషన్ చే ఏదైనా పౌర వ్యాజ్యం లేదా క్రిమినల్ నేరం / విచారణలో పాల్గొని ఉండడం.

ప్రస్తుతం నెలకొనిఉన్న పరిస్థితులు / ఊహించని పరిస్థితుల కారణంగా క్రెడిట్ పాలసీలో మార్పులు. కార్డు ఖాతా మూసివేయబడిన తర్వాత సైతమూ మీరు మీ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు స్టేట్ మెంట్లను వాస్తవ నిల్వ బకాయితో పొందడం కొనసాగించవచ్చు.

ఒకవేళ మీ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును మీరు ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం ఉపయోగించకపోతే, మేము మీకు 30 రోజుల లోపున నిద్రాణస్థితి గురించి తెలియజేస్తాము. కార్డుదారు ఈ క్రింది పద్ధతుల్లో దేనినైనా ఉపయోగించి ఖాతా మూసివేయబడకుండా నివారించవచ్చు –

ఒక డెబిట్ లావాదేవీ చేయడం (ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్)

యాప్ లో సమ్మతిని అందజేయడం

యాప్ నుండి కార్డ్ PIN సెట్ చేయడం లేదా మార్చడం

యాప్ నుండి లావాదేవీ కంట్రోల్స్ సెట్ చేయడం లేదా మార్చడం

యాప్ నుండి లావాదేవీ పరిమితులు సెట్ చేయడం లేదా మార్చడం

యాప్ నుండి ఓవర్ లిమిట్ కంట్రోల్ మార్చడం

యాప్ నుండి స్వైప్ టు పే కంట్రోల్ మార్చడం

క్రెడిట్ పరిమితి పెంపుదల కొరకు ఎంచుకోవడం (కస్టమరుకు ఈ ఆప్షన్ ఇవ్వబడి ఉంటే)

F) కార్డును పోగొట్టుకోవడం/ చోరీ/ దుర్వినియోగము

i) కార్డు పోగొట్టుకుపోవడం/చోరీ/ దుర్వినియోగము జరిగిన పక్షములో పాటించవలసిన పద్ధతి

ఒకవేళ మీ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు పోగొట్టుకుపోయినా, దొంగిలించబడినా, ఎక్కడో ఉంచి మరచిపోయినా లేదా క్రెడిట్ కార్డు పిన్ ఇతరులకు తెలిసిపోయినా, వెంటనే OneCard యాప్ నుండి లేదా ఫోన్ ద్వారా 1800-210-9111 కి తెలియజేయండి లేదా ఇమెయిల్ చేయండి help@getonecard.app.

ఒకవేళ మీ SIB వన్ co.-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఎక్కడో వేరే చోట ఉంచి మరచిపోయి ఉంటే, మీరు OneCard యాప్ నుండి కార్డును తాత్కాలికంగా లాక్ చేయవచ్చు.

ఒకవేళ మీ SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు పోయినా లేదా దొంగిలించబడినా, మీరు OneCard యాప్ నుండి SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును బ్లాక్ చేయవచ్చు మరియు మీకు ఒక కొత్త కార్డు పంపించబడుతుంది. మీరు OneCard యాప్ నుండి కార్డు PIN ని రీసెట్ కూడా చేయవచ్చు.

ఒకవేళ OneCard యాప్ ఉన్నట్టి మొబైల్ ఫోన్ పోయినా లేదా దొంగిలించబడినా, వెంటనే 1800-210-9111 పై కాల్ చేసి మాకు తెలియజేయండి. దయచేసి SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు లేదా ఫోన్ దొంగిలించబడినప్పుడు ప్రథమ సమాచార నివేదిక (FIR) నమోదు చేయడం ద్వారా పోలీసులకు కూడా రిపోర్టు చేయండి మరియు కోరినప్పుడు దాని కాపీని మాకు పంపించండి.

ఒకవేళ మీరు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ లేదా ఇ-మెయిల్ చిరునామాను మార్చినట్లయితే, మీరు ఇమెయిల్ పంపించడం ద్వారా మాకు తెలియజేయవచ్చు help@getonecard.app.

ii) ఈ క్రింది ఉదంతములో కార్డుదారు యొక్క బాధ్యత

(i) పైన ఉన్నది RBI సర్క్యులర్ సూచిక. DBR.No.Leg.BC.78/09.07.005/2017-18 తేదీ జూలై 6, 2017 ప్రకారం ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయబడే 'కస్టమర్ పరిరక్షణ – అనధీకృత ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలలో కస్టమర్ల బాధ్యతను పరిమితం చేయుట' అనే విషయానికి సంబంధించినది.

A. ఈ క్రింది సందర్భాలలో లావాదేవీలు జరిగినప్పుడు మీరు శూన్య బాధ్యతకు అర్హులుగా ఉంటారు:

దోహదపూర్వక మోసం/నిర్లక్ష్యం/మా వైపు నుండి లోపం.

సిస్టమ్‌లో ఎక్కడైనా లోపం ఉన్నచోట తృతీయ పక్ష ఉల్లంఘన జరిగి మరియు అనధీకృత లావాదేవీకి సంబంధించి మా నుండి కమ్యూనికేషన్‌ను అందుకున్న 3 పని రోజుల లోపున మీరు మాకు తెలియజేయడం.

B. ఈ క్రింది ఉదంతాలలో అనధీకృత లావాదేవీల కారణంగా సంభవించే నష్టాలకు మీరు బాధ్యత వహిస్తారు:

మీ వైపు నుండి జరిగిన నిర్లక్ష్యం కారణంగా నష్టం జరిగిన ఉదంతాలలో, అంటే మీరు పేమెంట్ క్రెడెన్షియల్స్ పంచుకోవడం వంటిది జరిగిన చోట, అనధీకృత లావాదేవీ గురించి మీరు మాకు రిపోర్టు చేసేవరకూ జరిగిన మొత్తం నష్టాన్ని మీరే పూర్తిగా భరించాల్సి ఉంటుంది. అనధీకృత లావాదేవీని రిపోర్టు చేసిన తర్వాత జరిగిన ఏదైనా నష్టము మాచే భరించబడుతుంది.

అనధీకృత ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీ యొక్క బాధ్యత మాపైన గానీ లేదా మీపైన గానీ ఉండకుండా, ఐతే సిస్టమ్‌లో మరెక్కడైనా ఉన్న పక్షములో, మరియు అట్టి లావాదేవీని మాకు తెలియజేయడంలో మీరు ఆలస్యం అయినప్పుడు (మా నుండి కమ్యూనికేషన్ అందుకున్న 4-7 పని రోజులకు), మీ ప్రతి లావాదేవీ బాధ్యత, లావాదేవీ విలువకు లేదా దిగువ పట్టికలో పేర్కొన్న (RBI ప్రకారం) మొత్తము ఏది తక్కువగా ఉంటే దానికి పరిమితం చేయబడుతుంది.

తదుపరిగా, మీరు రిపోర్టు చేయడంలో ఆలస్యం గనక 7 పని దినములకు మించితే, కస్టమర్ నష్టబాధ్యత బ్యాంకు యొక్క బోర్డు ఆమోదిత పాలసీ ప్రకారము నిర్ణయించబడుతుంది.

| తెలివిగా ఉండండి. అప్పుల వలలో పడిపోవద్దు | |
|---|---|
| తెలివిగా ఉండండి. అప్పుల వలలో పడిపోవద్దు | తెలివిగా ఉండండి. అప్పుల వలలో పడిపోవద్దు |
| 3 పని దినముల లోపున | జీరో |
| 4-7 పనీ దినముల కంటే ఎక్కువగా | క్రెడిట్ కార్డ్ పరిమితి <= Rs.500000/- ;<br>గరిష్ట లయబిలిటీ <= Rs. 10000/-<br>క్రెడిట్ కార్డ్ పరిమితి > Rs.500000/- ;<br>గరిష్ట లయబిలిటీ <= Rs. 25000/- |
| 7 పనీ దినముల కంటే ఎక్కువగా | బ్యాంక్ యొక్క ఆమోదిత పాలసీ ప్రకారము |

మీ OneCard యాప్ పిన్ మరియు క్రెడిట్ కార్డు పిన్ ని ఎవరితోనూ ఎప్పటికీ పంచుకోవద్దు!

G) వెల్లడింపులు

ప్రస్తుతమున్న బ్యాలెన్స్, SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డుతో అనుసంధానించబడిన లోన్‌లు / EMI సౌకర్యాలు (ఒకవేళ వర్తిస్తే మరియు/లేదా పొందబడి ఉంటే), SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులో బకాయి ఉన్న బ్యాలెన్స్/చెల్లింపు చరిత్ర మొదలగువాటితో సహా క్రెడిట్ సమాచారాన్ని క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీల (రెగ్యులేషన్) యాక్ట్, 2005 ప్రకారం, RBI చే అధీకృతపరచబడిన క్రెడిట్ సమాచార కంపెనీల (CICలు) కు బ్యాంక్ తెలియజేస్తుంది.

మీ SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డుకు సంబంధించి కొన్ని నిర్దిష్ట కార్యకలాపాలు బ్యాంక్ యొక్క అధీకృత ఔట్‌సోర్స్ సేవా ప్రదాత అయిన FPL టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ("FPL") వారికి ఔట్‌సోర్స్ చేయబడ్డాయి. బ్యాంకుచే అధికారం పొందినట్లుగా SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును బ్యాంక్ కోసం FPL నిర్వహిస్తుంది.

ఈ షరతులలో "మేము" అనే పదానికి సూచికలు అన్నీ బ్యాంక్, Oneconsumer మరియు/లేదా FPL టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి బ్యాంక్ యొక్క అధీకృత సేవా ప్రదాత అనే అర్థాన్ని సూచిస్తుంది.

బ్యాంకులు లేదా RBI చే జారీ చేయబడిన NBFCల ద్వారా ఆర్థిక సేవల యొక్క పొరుగుసేవలపై మార్గదర్శకాలతో సహా అన్ని నిబంధనాయుత నియమాలు, నిర్దేశాలు మరియు మార్గదర్శకాలకు కట్టుబడి ఉండటానికి బ్యాంకుకు సంపూర్ణ బాధ్యత ఉంటుంది. బ్యాంకులు లేదా RBI చే జారీ చేయబడిన NBFCల ద్వారా ఆర్థిక సేవల యొక్క పొరుగుసేవలపై మార్గదర్శకానికి విరుద్ధంగా మేము ఎటువంటి సేవలనూ అందించము.

బ్యాంకు అవసరమైన విధంగా SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు ఖాతా వివరాలను చట్టబద్ధమైన అధికారులకు అందజేస్తుంది.

అందుకోబడిన లావాదేవీ అప్రమత్తతలు లావాదేవీ పూర్తయినట్లు ఒక నిర్ధారణగా భావించబడకపోవచ్చు.

మీరు ఇతర ఉత్పత్తుల కోసం మా నుండి ఎటువంటి మార్కెటింగ్ కాల్స్/ఇమెయిల్స్ అందుకోకూడదనుకుంటే, మీరు డూ నాట్ డిస్టర్బ్ సేవ కోసం రిజిస్టర్ చేసుకోవచ్చు మరియు అటువంటి ఇమెయిల్స్ యందు అందించబడే లింక్‌పై క్లిక్ చేయడం ద్వారా ప్రమోషనల్ ఇమెయిల్స్ నుండి అన్‌సబ్‌స్క్రైబ్ చేసుకోవచ్చు.

మీరు SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు యొక్క లావాదేవీలు మరియు ప్రధాన ఫీచర్ల గురించి కమ్యూనికేషన్లను అందుకోవడం కొనసాగిస్తారు. ఈ MITC డాక్యుమెంట్ యొక్క కాపీ, షరతులు మరియు నిబంధనలు మరియు తరచుగా అడిగే ప్రశ్నలు ఎల్లప్పుడూ ఇక్కడ అందుబాటులో ఉంటాయి www.getonecard.app.

సహ-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్‌ను జారీ చేయడానికి Oneconsumer సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు బ్యాంక్ మధ్య ఏర్పాటులో అటువంటి సహ-బ్రాండ్ క్రెడిట్ కార్డుకు సంబంధించిన రాబడులను పంచుకోవడం ఇమిడి ఉండవచ్చు.

H) విజ్ఞప్తుల పరిష్కారం మరియు నష్టపరిహారపు ఫ్రేమ్‌వర్క్

i) విజ్ఞప్తుల పరిష్కారం మరియు ఎస్కలేషన్ ప్రక్రియ మరియు విజ్ఞప్తుల పరిష్కారానికి సమయవేళలు

a) విజ్ఞప్తుల పరిష్కారానికి సమయవేళలు

grievances@fplabs.techని సంప్రదించిన తర్వాత మీ విజ్ఞప్తి గనక సంతృప్తికరంగా పరిష్కరించబడకపోతే, మీరు బ్యాంకును ఇక్కడ సంప్రదించవచ్చు:

ఎగువ స్థాయి మార్గాలను సంప్రదించిన తర్వాత కూడా సమస్య 30 రోజులకు మించి పరిష్కరించబడకపోతే లేదా ప్రతిస్పందన సంతృప్తికరంగా లేనట్లయితే, మీరు ఒక స్వతంత్రమైన సమీక్ష కోసం బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ గారికి వ్రాయవచ్చు. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ పథకం యొక్క వివరాలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) వెబ్‌సైట్ పై ఇక్కడ అందుబాటులో ఉన్నాయి

ii) పరిష్కారములో జాప్యం జరిగిన పక్షములో ఈ దిగువ నష్టపరిహారపు ఫ్రేమ్‌వర్క్ అనుసరించబడుతుంది

| సీనియర్.A | సంఘటన యొక్క వివరణ | చెల్లించదగిన నష్ట పరిహారము |
|---|---|---|
| 1 | కార్డు మూసివేత అభ్యర్థన ఎటువంటి పెండింగ్ బకాయిలు లేకుండా ఉండడానికి లోబడి ఉంటుంది | ఆలస్యం T + 7 పని దినములకు మించితే రోజుకు Rs. 500/- |
| 2 | పాయింట్ ఆఫ్ సేల్ / ఖాతా నుండి CNP లావాదేవీ డెబిట్ చేయబడి, అయితే మర్చంట్ చే సెటిల్ చేయబడకపోవడం | దేశీయంగా T+5 రోజులు మరియు అంతర్జాతీయంగా T+7 రోజులు దాటినట్లయితే ఆలస్యానికి గాను రోజుకు Rs.100/- |

iii) కార్డును జారీ చేసిన వారి సంప్రదింపు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి

కార్డు జారీదారు సంప్రదింపు వివరాలు:

సాధారణ మార్గాల నుండి వచ్చిన ప్రతిస్పందనతో మీరు సంతృప్తి చెందకపోతే, మీరు వీరికి ఇమెయిల్ చేయవచ్చు

I) రివార్డ్ పాయింట్లు

మీ SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఉపయోగించడం ద్వారా, మీరు ఆటోమేటిక్ గా SIB వన్ co-బ్రాండెడ్ రివార్డ్స్ ప్రోగ్రాములో నమోదు చేయబడతారు. మీరు మీ SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డుతో లావాదేవీ చేసినప్పుడు, లావాదేవీ విలువ మరియు కొనుగోలు కేటగరీ ఆధారంగా రివార్డు పాయింట్లు మీ SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు ఖాతాకు జమ చేయబడతాయి. ఈ రివార్డ్ పాయింట్లను కూడగట్టుకోవచ్చు మరియు ఇతర కొనుగోళ్లకు తిరిగి చెల్లించడానికి లేదా ఎప్పటికప్పుడు OneCard యాప్ లో చూపబడే అద్భుతమైన ఆఫర్ల కోసం రీడీమ్ చేసుకోవడానికి ఉపయోగించుకోవచ్చు. రివార్డు ప్రోగ్రాముపై తదుపరి వివరాలను చూడటానికి దయచేసి పరతులు మరియు నిబంధనలు ను చూడండి.

J) స్పెషల్ మెన్షన్ అకౌంట్ (ప్రత్యేక ప్రస్తావన ఖాతా) (SMA) మరియు నాన్-పెర్ఫార్మింగ్ అసెట్ (నిరర్థక ఆస్తి) (NPA) గా వర్గీకరణ

సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ చే ఈ తేదీన జారీ చేయబడిన SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు రూపంలో నేను పొందిన ఆర్థిక సహాయం/ఋణ సదుపాయానికి సంబంధించి, నేను ఇందుమూలముగా (క్రింద వివరించిన విధంగా) గడువు తేదీలు, ఖాతాల నిర్వహణ సమయంలో ఋణగ్రహీత ఖాతాలను స్పెషల్ మెన్షన్ అకౌంట్ (“SMA”) లేదా నిరర్థక ఆస్తి (“NPA”)గా వర్గీకరణకు సంబంధించిన భావనలు మరియు ప్రదర్శనాత్మక ఉదాహరణలను అర్థం చేసుకున్నట్లు నిర్ధారిస్తున్నాను.

గడువు తేదీలు మరియు SMA / NPA వర్గీకరణ తేదీల స్పెసిఫికేషన్‌పై భావనలు / స్పష్టీకరణలు / ప్రదర్శనాత్మక ఉదాహరణలు.

బాకీలు (బకాయి): బకాయిలు అనగా, ఋణ సదుపాయం యొక్క మంజూరు నిబంధనల ప్రకారం నిర్దేశించబడిన వ్యవధి లోపున లోన్ ఖాతాపై చెల్లించాల్సినవిగా విధించబడిన అసలు / వడ్డీ / ఏవైనా ఛార్జీలు.

నిలిచిపోయిన బకాయి: నిలిచిపోయిన బకాయిలు అనగా, లోన్ ఖాతాపై చెల్లించాల్సినవిగా విధించబడిన అసలు/వడ్డీ/ ఏవైనా ఛార్జీలు, అయితే ఋణ సదుపాయం మంజూరు చేసిన నిబంధనల ప్రకారం నిర్ణీత వ్యవధిలో చెల్లించబడనివి అని అర్థం. మరో మాటల్లో చెప్పాలంటే, ఏదైనా ఋణ సదుపాయం క్రింద బ్యాంకుకు చెల్లించాల్సి ఉన్న ఏదైనా మొత్తమును, బ్యాంకు నిర్ణయించిన గడువు తేదీనాటికి చెల్లించకపోతే అది 'నిలిచిపోయిన బకాయి' అవుతుంది.

అప్పు ఇచ్చే ఆర్థిక సంస్థ (అనగా సౌత్ ఇండియన్ బ్యాంక్) లోన్ ఖాతాల డిఫాల్ట్ పైన వెనువెంటనే, వాటిని SMA గా వర్గీకరించడం ద్వారా వాటిలో ప్రారంభ ఒత్తిడిని గుర్తిస్తుంది. SMA కేటగరీ యొక్క వర్గీకరణకు ప్రాతిపదిక ఈ క్రింది విధంగా ఉంటుంది:

| చెల్లింపు యొక్క గడువు తేదీ | చెల్లింపు తేదీ | చెల్లింపు కవర్స్ | అత్యంత పాతదాని వయస్సు గడువు రోజులలో | ఎస్ఎంఏ/ఎన్‌పిఏ విభాగీకరణ | ఎస్ఎంఏ ఈ తేదీ నుండి/ ఎస్ఎంఏ క్లాస్ తేదీ | ఎన్‌పిఏ విభాగీకరణ | ఎన్‌పిఏ తేదీ |
|---|---|---|---|---|---|---|---|
| 01.01.2022 | 01.01.2022 | 01.01.2022 వరకూ మొత్తం బకాయిలు | 0 | Nil | వర్తించదు | వర్తించదు | వర్తించదు |
| 01.02.2022 | 01.02.2022 | 01.01.2022 వరకూ మొత్తం బకాయిలు | 0 | SMA 0 | 01.02.2022 | వర్తించదు | వర్తించదు |
| 01.02.2022 | 01.02.2022 | 01.01.2022 వరకూ మొత్తం బకాయిలు | 2 | SMA 0 | 01.02.2022 | వర్తించదు | వర్తించదు |
| 01.03.2022 | | 01.02.2022 నాటి బకాయిలు పూర్తిగా చెల్లించబడలేదు<br>01.03.2022 నాడు కూడా 01.03.2022 రోజు ఆఖరుకు<br>బకాయి | 29 | SMA 0 | 01.02.2022 | వర్తించదు | వర్తించదు |
| | | 01.02.2022 నాటి బకాయిలు పూర్తిగా చెల్లించబడలేదు<br>01.03.2022 నాడు కూడా 01.03.2022 రోజు ఆఖరుకు<br>బకాయి | 1 | SMA 0 | 01.03.2022 | వర్తించదు | వర్తించదు |
| | | 01.02.2022 మరియు 01.03.2022 యొక్క పూర్తి బకాయిలు 03.03.2022 రోజు ఆఖరుకు చెల్లించబడలేదు | 31 | SMA 1 | 01.02.2022/ 03.03.2022 | వర్తించదు | వర్తించదు |
| | | 01.02.2022 నాటి బకాయిలు పూర్తిగా చెల్లించబడ్డాయి. 01.03.2022 నాటి బకాయి 01.03.2022 రోజు ఆఖరుకు చెల్లించబడలేదు | 1 | SMA 0 | 01.03.2022 | వర్తించదు | వర్తించదు |
| 01.04.2022 | | 01.02.2022, 01.03.2022 యొక్క బకాయిలు ఏవీ చెల్లించబడలేదు మరియు 01.04.2022 నాటికి 01.4.2022 రోజు ఆఖరుకు బకాయి ఉన్న మొత్తము | 60 | SMA 1 | 01.02.2022/ 03.03.2022 | వర్తించదు | వర్తించదు |
| | | 01.02.2022 నుండి 01.04.2022 వరకూ ఉన్న బకాయిలు 02.04.2022 రోజు ఆఖరు నాటికి చెల్లించబడలేదు | 61 | SMA 2 | 01.02.2022/ 02.04.2022 | వర్తించదు | వర్తించదు |
| 01.05.2022 | | 01.02.2022 నుండి 01.05.2022 వరకూ ఉన్న బకాయిలు 01.05.2022 రోజు ఆఖరు నాటికి చెల్లించబడలేదు | 90 | SMA 2 | 01.02.2022/ 02.04.2022 | వర్తించదు | వర్తించదు |
| | | 01.02.2022 నుండి 01.05.2022 వరకూ ఉన్న బకాయిలు 01.05.2022 రోజు ఆఖరు నాటికి చెల్లించబడలేదు | 91 | ఎన్‌పిఏ | వర్తించదు | ఎన్‌పిఏ | 2.05.2022 |
| 2.06.2022 | 2.06.2022 | 01.02.2022 యొక్క బకాయిలు 01.06.2022 రోజు ఆఖరు నాటికి పూర్తిగా చెల్లించబడ్డాయి | 93 | ఎన్‌పిఏ | వర్తించదు | ఎన్‌పిఏ | 2.05.2022 |
| 01.07.2022 | 01.07.2022 | 01.03.2022 మరియు 01.04.2022 నాటికి ఉన్న మొత్తం బకాయిలు 01.07.2022 రోజు ఆఖరుకు పూర్తిగా చెల్లించబడ్డాయి | 62 | ఎన్‌పిఏ | వర్తించదు | ఎన్‌పిఏ | 2.05.2022 |
| 01.08.2022 | 01.08.2022 | 01.03.2022 మరియు 01.04.2022 నాటికి ఉన్న మొత్తం బకాయిలు 01.07.2022 రోజు ఆఖరుకు పూర్తిగా చెల్లించబడ్డాయి | 32 | ఎన్‌పిఏ | వర్తించదు | ఎన్‌పిఏ | 2.05.2022 |
| 01.09.2022 | 01.09.2022 | 01.03.2022 మరియు 01.04.2022 నాటికి ఉన్న మొత్తం బకాయిలు 01.07.2022 రోజు ఆఖరుకు పూర్తిగా చెల్లించబడ్డాయి | 1 | ఎన్‌పిఏ | వర్తించదు | ఎన్‌పిఏ | 2.05.2022 |
| 01.10.2022 | 01.10.2022 | 01.09.2022 మరియు 01.10.2022 నాటికి ఉన్న మొత్తం బకాయిలు చెల్లించబడ్డాయి | 0 | ఎటువంటి నిలిచిపోయిన బకాయిలు లేకుండా ప్రామాణిక ఖాతా | వర్తించదు | ఎన్‌పిఏ | 01.10.2022 నుండి STD |

పైన చెప్పబడిన కొన్ని ఉదాహరణలు సాధారణ దృష్టాంతాలు మాత్రమే అనీ, మరియు సాధారణ సన్నివేశాలను కవర్ చేసే స్వభావపు విస్తృతి కలిగినవి కావనీ, మరియు పైన పేర్కొన్న విషయాలపై RBI చే ఇవ్వబడిన IRACP నిబంధనలు మరియు స్పష్టీకరణలు అలాగే నిలిచి ఉంటాయని కూడా నేను /మేము అర్థం చేసుకున్నాను/ము.

ముఖ్యమైన నిబంధనాయుత సమాచారము

i) మీ SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు భారతదేశంలో మరియు విదేశాలలో కూడా ఉపయోగించడానికి చెల్లుబాటు అవుతుంది. అయినప్పటికీ, నేపాల్ మరియు భూటాన్ దేశాలలో విదేశీ కరెన్సీ లావాదేవీలు చేయడానికి ఇది చెల్లదు.

ii) ఇంటర్నెట్ ట్రేడింగ్ పోర్టల్స్ ద్వారా విదేశీ మారకపు వర్తకం అనుమతించబడదు. ఏవైనా ఉల్లంఘనలు లేదా సమ్మతి వహించడంలో విఫలమైన సందర్భంలో, మీరు జరిమానా చర్య మరియు/లేదా కార్డు మూసివేతకు బాధ్యులు కావచ్చు.

డిక్లరేషన్ మరియు సమ్మతి

Oneconsumer సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తో సహ-బ్రాండెడ్ భాగస్వామ్యానికి అనుగుణంగా బ్యాంక్ జారీ చేసిన SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు కోసం నేను దరఖాస్తు చేసుకున్నానని నేను ఇందుమూలంగా అంగీకరిస్తున్నాను మరియు నేను 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల భారతీయ నివాసితుడిని అని ప్రకటిస్తున్నాను. దరఖాస్తులో భాగంగా ఇవ్వబడిన అన్ని వివరాలు మరియు సమాచారం నిజమైనవి, సరైనవి మరియు సంపూర్ణమైనవి అనీ మరియు బ్యాంక్ మరియు/లేదా దాని అధీకృత సేవా ప్రదాత ఈ వివరాలను నేరుగా గానీ లేదా ఏదైనా తృతీయ పక్ష ఏజెంటు ద్వారా గానీ సరి చూసుకోవడానికి అర్హులని నేను ప్రకటిస్తున్నాను. బ్యాంక్ మరియు/లేదా దాని అధీకృత సేవా ప్రదాత ఎటువంటి కారణం చెప్పకుండానే కార్డు కోసం ఈ దరఖాస్తును తమ స్వంత విచక్షణ మేరకు మంజూరు చేయవచ్చు లేదా తిరస్కరించవచ్చు అని నేను తదుపరిగా అర్థం చేసుకున్నాను. నేను మొదట సమర్పించిన నా దరఖాస్తు ఆధారాలలో ఏదైనా మార్పు గురించి బ్యాంక్ మరియు/లేదా దాని అధీకృత సేవా ప్రదాతకు తెలియజేయడానికి మరియు SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డుపై దరఖాస్తును ప్రక్రియ జరపడానికి మరియు/లేదా నిరంతర వినియోగానికి అవసరమైన ఏదైనా తదుపరి సమాచారాన్ని తెలియజేయడానికి నేను ఒప్పుకుంటున్నాను.

ఏదైనా దరఖాస్తు ఫారములో నాచే అందించబడిన నా వ్యక్తిగతంగా గుర్తించదగిన సమాచారం (PII) మరియు వ్యక్తిగతంగా గుర్తించలేని ఇతర సమాచారాన్ని (NII) నాకు నోటీసు ఇవ్వకుండానే వెల్లడి చేయడానికి నేను బ్యాంక్ మరియు/ లేదా దాని అధీకృత సేవా ప్రదాత, బ్యాంకు యొక్క ఇతర శాఖలు, అనుబంధ సంస్థలు లేదా అనుబంధ సంస్థలు, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలు, రేటింగ్ ఏజెన్సీలు, సేవా ప్రదాతలు, సేవా భాగస్వాములు (ఏదైనా బీమా భాగస్వాములతో సహా) SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డుకు సంబంధించి నేను వ్రాసి ఇచ్చిన లేదా అందించిన సంబంధిత పత్రాలను ఇతర బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థ, ప్రభుత్వ/నియంత్రణ అధికారులు లేదా KYC ధృవీకరణ కోసం తృతీయ పక్షాలకు, బ్యాంక్ ఖాతా స్టేట్‌మెంట్ ధృవీకరణ, క్రెడిట్ రిస్క్ విశ్లేషణ లేదా బ్యాంక్ మరియు/లేదా దాని అధీకృత సేవా ప్రదాత ప్రక్రియ జరపడానికి సరిపోతుందని భావించే ఇతర సంబంధిత ప్రయోజనాల కోసం దరఖాస్తును ప్రక్రియ జరపడానికి మరియు/ లేదా SIB వన్ co-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు మరియు/ లేదా ఏదైనా ఇతర మార్కెటింగ్ లక్ష్యాల కోసం అధికారాన్ని మరియు స్పష్టమైన సమ్మతిని తెలియజేస్తున్నాను. నేను ఇందుమూలముగా ప్రత్యేకించి ఒప్పందం యొక్క గోప్యత మరియు ఏకాంతపు హక్కును వదులుకుంటున్నాను.